మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉపన్యాసకుల మద్దతు కోరుతున్న డాక్టర్ నరేందర్‌రెడ్డి

నిరుద్యోగులకు బాసటగా నిలుస్తా

- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ నరేందర్‌రెడ్డి
- మెట్‌పల్లిలో విస్తృత ప్రచారం

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 16: నిరుద్యోగులకు బాసటగా నిలిచేందుకే రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వీ నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన కోరుట్ల పశు వైద్య విశ్వవిద్యాలయం, మెట్‌పల్లి పట్టణంలోని పలు బాలుర గురుకుల పాఠశాల, గ్రంథాలయం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్, డిగ్రీ కళాశాలలతోపాటు బార్ అసోసియేషన్ ప్రతినిధులను కలిసి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో ఎమ్మెల్సీగా గెలుపొందిన నాయకులు పట్టభద్రుల సమస్యలను విస్మరించి పూర్తిగా రాజకీయాలకే పరిమితమయ్యారని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఉద్యోగ, నిరుద్యోగ సమస్యలపై మండలిలో ప్రస్తావిస్తానన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే ప్రతి ఒక్క పట్టభద్రుడు నవంబర్ 6లోపు తమ ఓటును నమోదు చేయాలని కోరారు.

నిధులు మంజూరుపై ఎమ్మెల్యేల హర్షం

కోరుట్ల, అక్టోబర్ 16: నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న వంతెనల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం హర్షణీయమని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ హయాంలో నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ₹14.30 కోట్లతో వంతెనల నిర్మాణానికి నిధులు కేటాయింపు జరిగిందన్నారు. తన విన్నపానికి స్పందించి.. నిధులు మంజూరు చేసిన మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని ఎఖీన్‌పూర్, సంగెం గ్రామాల మధ్య వంతెన నిర్మాణానికి ₹1.50కోట్లు, కోరుట్ల జంబిగద్దె సమీపంలో పెద్దవాగు, సంగెం మధ్యన ₹3.80కోట్లతో హైలెవల్ వంతెన, మెట్‌పల్లి మండలం కొండ్రికర్ల–కోనరావుపేట గ్రామాల మధ్యలో పెద్దవాగుపై ₹4కోట్లతో హైలెవల్ వంతెన, పెద్దాపూర్–రామారావుపల్లె మధ్యలో ₹2.80కోట్లతో వంతెన, మల్లాపూర్ మండల కేంద్రం నుంచి వడ్డెర కాలనీ మధ్యలో ₹2.20కోట్లతో వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఆయన చెప్పారు. వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్కకు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర నేత కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు.

జగిత్యాల రూరల్, అక్టోబర్ 16: నియోజకవర్గంలోని 14రహదారులకు పంచాయతీరాజ్ ₹15కోట్లు సీఆర్ఆర్ నిధులు మంజూరు చేయడంపై ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ బుధవారం హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్కకు నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జగిత్యాల రూరల్ మండలంలోని హన్మాజీపేట నుంచి బాలపెల్లి రహదారికి ₹24లక్షలు, చర్లపల్లి నుంచి కండ్లపల్లి ₹50లక్షలు, అర్బన్ మండలం అంబారిపేట నుంచి అంతర్గాంకు ₹48.06లక్షలు, సారంగాపూర్ మండలం ఆర్ఎన్‌బీ రోడ్డు నుంచి ఒడ్డెరకాలనీకి ₹64లక్షలు, అర్పల్లిలో ఆర్ఎన్‌బీ రోడ్డు నుంచి అర్పల్లి, శ్మశాన వాటిక వరకు ₹74లక్షలు, రంగపేట ఆర్ఎన్‌బీ రోడ్డు నుంచి ఆలూర్ రోడ్డు వరకు ₹1.65కోట్లు, రాయికల్ మండలం ఆర్ఎన్‌బీ రోడ్డు నుంచి మోడల్ స్కూల్ ఇటిక్యాల వరకు ₹64లక్షలు, ఆర్ఎన్‌బీ రోడ్డు నుంచి బాసీర్‌పల్లికి ₹68లక్షలు, చెర్లకొండాపూర్ నుంచి మైతాపూర్ వరకు ₹1.86కోట్లు, అల్లీపూర్ నుంచి శ్రీరాంనగర్, ఎల్లమ్మ టెంపుల్ వరకు ₹1.54కోట్లు, బీర్‌పూర్ మండలంలోని మంగెళ నుంచి రంగసాగర్ వరకు ₹3.65కోట్లు, జగిత్యాల మండలం అంబారిపేట నుంచి ఆర్ఎన్‌బీ రోడ్, తాటిపల్లికి ₹50లక్షలు మంజూరయ్యాయి.

18న కరాటే ఎంపిక పోటీలు

జగిత్యాల రూరల్, అక్టోబర్ 16: జిల్లా స్థాయి కరాటే ఎంపిక పోటీలను ఈ నెల 18న నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి జగన్మోహన్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 18న అండర్–14, 17విభాగాల్లో బాలబాలికలకు జిల్లా స్థాయి పాఠశాలల కరాటే ఎంపిక పోటీలను జగిత్యాలలోని పార్క్ ఎదురుగా ఉన్న శుభమస్తు ఫంక్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనేవారు ఉదయం 9గంటలకు ఎలిజిబులిటి ఫారంతో రిపోర్ట్ చేయాలని జిల్లా క్రీడల కార్యదర్శి లక్ష్మీరామ్‌నాయక్ కోరారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

కావలెను

jobs Apply Now!

★ మ్యారేజ్ బ్యూరో నందు పని చేయుటకు అమ్మాయి కావాలి. చదువుతో నిమిత్తం లేకుండా మంచి వాక్చాతుర్యం గల నమ్మకంతో పర్మినెంట్‌గా పనిచేసే అమ్మాయి కావలెను. సంప్ర॥ సెల్: 8341220970
NTK-335282

CHANGE OF NAME

★ I, Vadlamani Girija R/o. 1-5-50/1, Jagtial, T.G. Have changed my name as VADLAMANI GIRIJA ANNAPURNA W/o. SATYANARAYANA MURTHY.
NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

బకాయిలు విడుదల చేయండి

- రోడ్డెక్కిన డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు, ఉద్యోగులు

ర్యాలీలో పాల్గొన్న డిగ్రీ కళాశాలల ఉద్యోగులు, యాజమాన్యాలు

జగిత్యాల టౌన్, అక్టోబర్ 16: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని కోరుతూ 250మంది ఉద్యోగులతో డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం మూడేండ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో రాష్ట్రంలోని అన్ని డిగ్రీ కళాశాలలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో కూరుకుపోయాయన్నారు. బకాయిలను వెంటనే విడుదల చేయాలని అధికారులు, మంత్రులను కోరినా ప్రయోజనం లేకపోవడంతో రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మూడు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు నిరవధిక బంద్ నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నలంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేశ్, కోరుట్ల అరుణోదయ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్, ధర్మపురి శ్రీచైతన్య కళాశాల కరస్పాండెంట్ మూర్తి, నవోదయ కళాశాల కరస్పాండెంట్ ఆంజనేయులు, జగిత్యాల శ్రీచైతన్య డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ముసిపట్ల రాజేందర్, మెట్‌పల్లి సాహితీ మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ప్రకాశ్, వివిధ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లు రాజేదర్, మునీందర్‌రెడ్డి, మల్లికార్జున్, నరేశ్, ప్రవీణ్, సంతోష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

రాయికల్, అక్టోబర్ 16: పట్టణ ప్రజలు ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్‌ను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాలనుసారంగా ల్యాండ్ రేగులరైజేషన్ స్కీమ్ కింద 2020లో రూ.1000 ఫీజు చెల్లించిన వారు ల్యాండ్ రెగ్యులరైజేషన్ చేయించుకోకపోతే ఎలాంటి అనుమతులు రిజిస్ట్రేషన్లు, బ్యాంక్ లోన్లు రావన్నారు. ఎల్ఆర్ఎస్ ఫీజు రసీదు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ జిరాక్స్‌లు మున్సిపల్ కార్యాలయంలో సమర్పించి.. సంబంధిత ఫీజు చెల్లించి ల్యాండ్ రెగ్యులరైజేషన్ చేసుకోవాలని సూచించారు.

చట్టవ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తే చర్యలు

మాట్లాడుతున్న సీఐ

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 16: చట్టవ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌ను ఆయన సందర్శించి.. సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చేవారితో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. రౌడీషీటర్లపై నిఘా ఉంచాలని, శాంతి భద్రతలకు ఇబ్బందుల్లేకుండా గస్తీలు నిర్వహించాలన్నారు. అనుమతులు లేకుండా ఇసుక అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఘనంగా జిల్లా స్థాయి కళోత్సవ్

కళోత్సవ్‌లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

జగిత్యాల టౌన్, అక్టోబర్ 16: సమగ్ర శిక్ష, జిల్లా విద్యాశాఖల ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని టీచర్స్ భవన్‌లో జిల్లాస్థాయి కళోత్సవ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి జిల్లా సెక్టోరియల్ అధికారి కొక్కుల రాజేశ్ మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్ విద్యార్థులకు వొకల్ మ్యూజిక్, ఇన్స్ట్రుమెంటల్ మ్యూజిక్, డ్యాన్స్ పోటీలు నిర్వహించారు. మొదటిస్థానం పొందిన విద్యార్థులు నవంబర్‌లో జరిగే రాష్ట్రస్థాయి కళోత్సవ్‌లో పాల్గొంటారని తెలిపారు. గురువారం థియేటర్ ఆర్ట్స్, ట్రెడిషనల్ స్టోరీ టెల్లింగ్, దృశ్యకళలపై పోటీలు ఉంటాయని.. మండలస్థాయిలో ఎంపికైనవారు కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. ఇక్కడ న్యాయ నిర్ణేతలు అనుపమ, కోరుట్ల మహేశ్, ఎలిగేటి రాజేంద్రప్రసాద్, అక్కినపెల్లి సతీశ్, లక్ష్మణ్, సంతోష్‌చారి ఉన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని..

- తండ్రీకూతుళ్లకు తీవ్రగాయాలు

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 16: మెట్‌పల్లి పట్టణ శివారులోని వట్టివాగు బ్రిడ్జి వద్ద ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనం ఢీకొనడంతో తండ్రీకూతుళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. కోరుట్ల ఆర్డీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న నీలం ప్రవీణ్, తన కూతురు హిమశ్రీతో కలిసి బుధవారం ద్విచక్ర వాహనంపై మెట్‌పల్లికి వస్తున్నారు. ఎదురుగా మెట్‌పల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు జగిత్యాలకు వెళ్తున్నది. ముందు వెళ్తున్న లారీ ఒక్కసారిగా వేగం తగ్గించడంతో ఆర్టీసీ బస్సును డ్రైవర్ కుడివైపునకు తిప్పడంతో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ క్రమంలో ప్రవీణ్, హిమశ్రీకి తీవ్ర గాయాలు కాగా.. స్థానికులు చికిత్స కోసం నిజామాబాద్‌లోని మెడికోవర్ దవాఖానకు తరలించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు.

డీ-75 కాలువకు ఎస్సారెస్పీ నీటి సరఫరా

- 'నమస్తే'కథనానికి స్పందన

పెగడపల్లి, అక్టోబర్ 16: ఐతుపల్లి సమీపంలోని ఎస్సారెస్పీ ప్రధాన కాలువకు చెందిన తూము షట్టర్ విరిగి కాలువలో పడిపోయింది. తూము నుంచి నీటి సరఫరా లేకపోవడంతో సాగు నీరందక రైతులు ఇబ్బంది పడుతున్న విషయమై ఈ నెల 14న 'నమస్తే తెలంగాణ'లో ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. తూము నుంచి కాలువకు తాత్కాలికంగా నీళ్లు వెళ్లే విధంగా ఏర్పాటు చేశారు. కాలువ ద్వారా సాగునీరు వస్తుండడంతో ఆయకట్టు రైతులు సంతోషం వ్యక్తం చేశారు. కాలువ నీటి సరఫరా నిలిచిపోయాక.. తూముకు శాశ్వత మరమ్మతులు చేపడుతామని ఎస్సారెస్పీ డీఈ తిరుపతి, ఏఈ అరుణ్‌కుమార్ తెలిపారు.

వానరానికి అంత్యక్రియలు

జగిత్యాల రూరల్, అక్టోబర్ 16: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వానరానికి బుధవారం జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామ పంచాయతీ సిబ్బంది అంత్యక్రియలు నిర్వహించారు. గ్రామంలోని బస్టాండ్ సమీపంలో రోడ్డు ప్రమాదంలో వానరం మృతి చెందగా.. జీపీ సిబ్బంది సంప్రదాయాల ప్రకారం శ్మశానవాటికలో అంత్యక్రియలు జరిపించారు. ఈ సందర్భంగా జీపీ సిబ్బందిని గ్రామస్తులు అభినందించారు.

గురుకుల విద్యార్థులకు సన్మానం

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 16: పెద్దాపూర్ బాలుర గురుకుల కళాశాలలో చదివి ప్రభుత్వ వైద్య కళాశాలలో సీట్లు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ మాధవీలత బుధవారం సన్మానించారు. సాయిస్నేహిత్, హర్షిత్ ఇటీవల విడుదలైన నీట్ ఫలితాల్లో ప్రతిభ చూపి ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీట్లు సాధించగా, వారిని అభినందించారు.

పెన్షనర్ల సమస్యలు

పరిష్కరించాలి

జగిత్యాల, అక్టోబర్ 16: పెన్షనర్ల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా స్థాయి పెన్షనర్ల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు వినతిపత్రం సమర్పించామన్నారు. పెండింగ్ డీఏల విడుదల, పీఆర్‌సీ ఫిట్మెంట్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, వైద్య ఖర్చుల బిల్లులు, నగదు రహిత వైద్య సౌకర్యాలపై, తదితర ప్రధాన డిమాండ్లను నెరవేర్చాలని కోరగా, సానుకూలంగా స్పందించారన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షుడు పీ హన్మంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాశ్‌రావు, ఎండీ యాకూబ్, విఠల్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బీ రాజేశ్వర్, మెట్‌పల్లి అధ్యక్షుడు గంగాధర్, మల్యాల అధ్యక్షుడు ఎండీ యాకూబ్, సత్యనారాయణ, దేవేందర్‌రావు, నారాయణ, వై వేణుగోపాల్‌రావు, ప్రసాద్, మురళీధర్, కరుణ, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన కొత్త ఉపాధ్యాయులు

సారంగాపూర్, అక్టోబర్ 16: ఇటీవల ఎంపికైన కొత్త ఉపాధ్యాయులకు పోస్టింగ్‌లు ఇవ్వడంతో బుధవారం వారు ఆయా పాఠశాలల్లో విధుల్లో చేరారు. సారంగాపూర్ ఉన్నత పాఠశాలలో ముగ్గురు, రేచపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఒక స్కూల్ అసిస్టెంట్ విధుల్లో చేరారు. పోతారం నాయకపుగూడెం పాఠశాలలో ఇద్దరు, గణేశపల్లి పాఠశాలలో ఒకరు, అర్పల్లి గొల్లవాడ పాఠశాలలో ఒకరు ఎస్‌జీటీలుగా విధుల్లో చేరారు. బీర్‌పూర్ మండలంలోని 26మంది ఎస్‌జీటీలు, 8మంది స్కూల్ అసిస్టెంట్లు ఆయా పాఠశాలల్లో విధుల్లో చేరినట్లు సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల విద్యాధికారులు కిశోర్, నాగభూషణం తెలిపారు.

పెగడపల్లి, అక్టోబర్ 16: డీఎస్సీ–2024 ద్వారా నలుగురు ప్రభుత్వ ఉపాధ్యాయులను నియమించామని ఎంఈవో శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మద్దులపల్లికి రమ (స్కూల్ అసిస్టెంట్–హిందీ), ఆరవల్లికి రవి (స్కూల్ అసిస్టెంట్–తెలుగు), నామాపూర్‌కు శిరీష (ఎస్‌జీటీ), నంచర్ల జడ్పీ పాఠశాలకు ప్రవీణ్‌కుమార్ (పీఈటీ)గా నియామకం కాగా.. బుధవారం వీరంతా విధుల్లో చేరినట్లు ఎంఈవో తెలిపారు.

మల్యాల, అక్టోబర్ 16: మండలానికి ముగ్గురు ఉపాధ్యాయులను ప్రభుత్వం కేటాయించినట్లు ఎంఈవో జయసింహారావు తెలిపారు. ముత్యంపేట జిల్లా పరిషత్ పాఠశాలకు బయలాజీ టీచర్‌గా మామిడాల గణేశ్, రాంపూర్ జిల్లా పరిషత్ పాఠశాలకు బయలాజీ టీచర్‌గా శిరీష, పోతారంలోని ప్రాథమిక పాఠశాలకు ఎస్‌జీటీగా బేతి మమతను నియమించారన్నారు. బేతి మమతను మండల రిసోర్స్ భవనంలో ఎంఈవో సత్కరించారు

ప్రభుత్వ దవాఖానలో చిన్నారులతో బాలింతలు

24గంటలు.. 25మంది ప్రసవాలు

జగిత్యాల, అక్టోబర్ 16: జిల్లా కేంద్రంలోని మాతాశిశు సంక్షేమ దవాఖానలో మంగళవారం ఉదయం నుంచి బుధవారం వరకు 24గంటల్లో 25ప్రసవాలు జరిగాయని దవాఖాన సూపరింటెండెంట్ రాములు తెలిపారు. 12మంది సిజేరియన్ ద్వారా ప్రసవించగా, 13మందికి నార్మల్ డెలివరీ చేశామన్నారు. ప్రభుత్వ దవాఖానలో అందిస్తున్న వైద్య సేవలను నిరుపేదలు ఉపయోగించుకోవాలని సూచించారు.

గాలికుంటు టీకాలు వేయించాలి

కథలాపూర్, అక్టోబర్ 16: పశువులకు గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని వెటర్నరీ డాక్టర్ దివ్యశ్రీ సూచించారు. చింతకుంటలో బుధవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసి.. రైతులకు అవగాహన కల్పించారు.

పెగడపల్లి, అక్టోబర్ 16: మండల పశు వైద్యశాఖ ఆధ్వర్యంలో నందగిరిలో బుధవారం పశువులకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఇక్కడ పంచాయతీ కార్యదర్శి ఉప్పు మధుకర్, వెటర్నరీ అసిస్టెంట్ మతిన్, సిబ్బంది వినీత్, జానీపాషా, కారోబార్ పన్నాటి గంగాధర్, రైతు సంఘం నాయకులు, తదితరులు ఉన్నారు.

గొల్లపల్లి, అక్టోబర్ 16: మల్లన్నపేట గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన గాలికుంటు వ్యాధి టీకాల పంపిణీ కార్యక్రమాన్ని గొల్లపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ, గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమం ఈ నెల 14వరకు కొనసాగుతుందన్నారు. గ్రామంలో 300కిపైగా పశువులు, గేదెలకు టీకాలు వేసినట్లు పశు వైద్యాధికారి రవీందర్, సిబ్బంది తెలిపారు.

ఏఈగా వెంకటరెడ్డి

పెగడపల్లి, అక్టోబర్ 16: మండల విద్యుత్ ఏఈగా వెంకటరెడ్డి నియమితులయ్యారు. ఇదివరకు ఇక్కడ పనిచేసిన శ్రీనివాస్ మెట్‌పల్లికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో జగిత్యాలలో విధులు నిర్వర్తిస్తున్న వెంకటరెడ్డి బదిలీపై ఇక్కడికి వచ్చారు. అలాగే బతికపల్లి సర్కిల్ విద్యుత్ సబ్ ఇంజినీర్‌గా రాజేందర్‌నాయక్ నియమితులయ్యారు. ఇది వరకు ఇక్కడ పని చేసిన భాస్కర్ జగిత్యాలకు బదిలీ కాగా, వెల్గటూర్‌లో విధులు నిర్వర్తిస్తున్న రాజేందర్‌నాయక్ బదిలీపై ఇక్కడికి వచ్చారు.

వ్యవసాయాధికారుల నియామకం

జగిత్యాల టౌన్, అక్టోబర్ 16: జిల్లాలో ఏడుగురు వ్యవసాయాధికారులు నూతనంగా నియమితులయ్యారు. సారంగాపూర్ ఏవోగా ప్రదీప్‌రెడ్డి, వెల్గటూర్‌కు సాయికిరణ్, ఎండపల్లికి మహేశ్, ధర్మపురికి సింధూజ, బుగ్గారానికి అక్షిత, పెగడపల్లికి శ్రీకాంత్, డీఏవో కార్యాలయం టెక్నికల్ ఏవోగా దీప్తి బుధవా రం విధుల్లో చేరినట్లు డీఏవో రాంచందర్ తెలిపారు.

విద్యుత్ ఏఏవోగా భూమయ్య

కోరుట్ల, అక్టోబర్ 16: పట్టణంలోని విద్యుత్‌శాఖ ఈఆర్‌వో కార్యాలయం ఏఏవోగా గోపు భూమయ్య బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. కోరుట్లలో పని చేసిన ఏఏవో వసంతరావు మెట్‌పల్లి విద్యుత్ సర్కిల్ కార్యాలయానికి బదిలీపై వెళ్లగా, జగిత్యాల విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో పని చేసిన భూమయ్య కోరుట్లకు వచ్చారు. ఏఏవోను ఉద్యోగులు సన్మానించారు.

నియామకం

కోరుట్ల, అక్టోబర్ 16: పట్టణానికి చెందిన న్యాయవాది సంగ విజయ్‌సాయి రాష్ట్ర బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర లీగల్ అడ్వయిజర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విజయ్‌భాస్కర్ ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన సంఘం నాయకులకు విజయ్‌భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు న్యాయపరంగా తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన చెప్పారు.

కల్యాణం.. కమనీయం

కథలాపూర్, అక్టోబర్ 16: గంభీర్‌పూర్‌లో బుధవారం శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాన్ని బుధవారం కనులపండువగా నిర్వహించారు. భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ మాజీ ఎంపీపీ జువ్వాజి రేవతి, మాజీ సర్పంచ్ సింధూజ ఉన్నారు.

గోడప్రతి తొలగింపు

మేడిపల్లి, అక్టోబర్ 16: కట్లకుంటలో 'గ్రామ మంత్రగాళ్లారా.. తస్మాత్ జాగ్రత్త' అని గోడప్రతి వెలిసిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న పోలీసులు గ్రామానికి వెళ్లి గ్రామ పంచాయితీ సిబ్బందితో కలిసి గోడప్రతులను తొలగించారు. గోడలపై అతికించిన వారి గురించి పోలీసులు ఆరా తీస్తున్నారు.

బీటులో దినుసుల కొనుగోలు

జగిత్యాల టౌన్, అక్టోబర్ 16: జగిత్యాల వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం మక్కలకు క్వింటాల్‌కు కనిష్ట ధర ₹1,758, గరిష్ట ధర ₹1,820 పలికిందని మార్కెట్ కార్యదర్శి టీ రాజశేఖర్ తెలిపారు. అదేవిధంగా ఎంటీయూ–1010 రకం వరి ధాన్యానికి క్వింటాల్‌కు ₹1,878 నుంచి ₹1,881 ధర పలికిందని చెప్పారు.

1,995 కిలోల నెయ్యి కొనుగోలు

మల్యాల, అక్టోబర్ 16: కొండగట్టు అంజన్న ఆలయానికి మొదటి విడుతగా 1,995 కిలోల నెయ్యిని కొనుగోలు చేశామని ఆలయ ఈవో రామకృష్ణారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రధాన ఆలయాల్లో లడ్డూ, ప్రసాదాల తయారీల్లో వాడే నెయ్యిని విజయ డెయిరీ నుంచి కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ నిరయించిందన్నారు.

కార్యవర్గం ఎన్నిక

రాయికల్, అక్టోబర్ 16: రాయికల్ శివాజీ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుర్మ సుదర్శన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కుర్మ నారాయణరెడ్డి, కోశాధికారిగా పటేల్ గోపాల్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా కుంబల్ల సంతోష్‌రెడ్డి, పటేల్ నరేందర్‌రెడ్డి, పడిగేల కిశోర్‌రెడ్డి, దమ్మ మోహన్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఎన్నికకు సహకారం అందించిన సంఘం సభ్యులకు నూతన పాలకవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు

జగిత్యాల రూరల్, అక్టోబర్ 16: జిల్లా స్థాయి పాఠశాలల అథ్లెటిక్స్ పోటీలను ఈ నెల 18, 19 తేదీల్లో నిర్వహించనున్నట్లు డీఈవో జగన్మోహన్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 18న అండర్–14, 17 విభాగాల్లో బాలికలకు, 19న అండర్–14, 17 విభాగాల్లో బాలురకు అథ్లెటిక్స్ పోటీలను జగిత్యాలలోని ఎస్‌కేఎన్‌ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనేవారు ఉదయం 9గంటలకు ఎలిజిబులిటి ఫారంతో రిపోర్ట్ చేయాలని